## స్ఫూర్తినిస్తున్న నరేష్ జీవిత కథ




వియ్యపు నరేష్ విశాఖపట్నం అటవిశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నెలకి 12,000/- సంపాదిస్తున్నారు. వీరు రేచీకటితో చాలా చిన్నప్పటి నుండి బాధపడుతున్నారు. చదవడం, కంప్యూటర్ మీద పనిచేయడం, మొహాలు గుర్తించడం మరియు తనంతట తానుగా ఎక్కడికైనా వెళ్ళిరావడం ఇవన్నీ తనకు చాలా పెద్దసమస్యలుగా ఉండేవి. విశాఖపట్టణం ఎల్‌విపిఇఐ జియంఆర్ వరలక్ష్మి ప్రాంగణంలో ఉన్న పునరావాస కేంద్ర కార్యకర్తలు నరేష్ యొక్క ఎదుగుదలకు తోడ్పడాడ్డరు. నరేష్‌కి స్వతహాగా నడవడం మరియు JAWS అనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లలో కూడా శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వ మెడికల్ మరియు రైల్వే డిపార్ట్‌మెంట్‌లలో సబ్సిడీల గురించి వివరించారు. వారు ఇచ్చిన ఆడియో విజువల్ పుస్తకాల సహాయంతో నరేష్ పోటీ పరీక్షలు బాగా చదువుకున్నారు. అన్ని విధాలుగా నరేష్ పునరావాస కేంద్రం నుండి లాభం పొందారు. పునరావాస సేవలు పొందడం వలన నరేష్‌లో తిరుగులేని మార్పు వచ్చింది.

## కుటుంబ బాధ్యత





షేక్ అబ్దుల్ హమీద్‌కు చూపు తగ్గిపోతున్నప్పుడు ఆయన పనిచేసే ఫ్యాక్టరీలో స్వతహాగా పదవీ విరమణ తీసుకున్నారు. కర్నూలులోని కంటిడాక్టరు వారిని హైదరాబాదులో ఎల్‌విపిఇఐకు పంపించారు. ఇక్కడ డా ఎ కె మండల్ గారు పరీక్షలు చేసి ఎడమ కంటిలో నీటికాసులు కొరకు శస్త్రచికిత్స చేసారు. ఆ తరువాత 10 సం।। పాటుగా అబ్దుల్ హమీద్ కంటి పరీక్షల కోసము వస్తూనే వున్నారు. కానీ సెప్టెంబరు 2014లో కుడికన్నుకి రాయి తగిలి ఉన్న చూపు మందగించింది. తరువాత కంటిలో శుక్లము మరియు పుండు ఏర్పడ్డాయి. డా మురళీధర్ గారు కుడికంటిలో పొరమార్పిడి మరియు శుక్లము రెండు శస్త్రచికిత్సలు చేశారు. దానితో చూపు బాగా రావడంవలన హమీద్ మరియు వారి భార్య చాలా సంతోషించారు. ఇప్పుడు హమీద్ తన పనులు తాను చేసుకోగలుగుతున్నారు. ఈ శస్త్రచికిత్స 11 సం।। వెనుక జరిగి వుంటే నేను నా ఉద్యోగమును కోల్పోయి వుండే వాడిని కాదు. పోయింది అనుకున్న కన్ను నాకు జీవితం ఇచ్చింది.

పుట్టినప్పటి నుంచి నా కళ్ళు నీలం రంగులో వుండేవి. దృష్టి సమస్యలు కూడా ఎన్నో వుండేవి. మా ఇంటి దగ్గర కంటి డాక్టర్ ఎల్‌విపిఇఐ విశాఖపట్నంకి వెళ్ళమన్నారు. అక్కడ డా మెర్ల్ ఫెర్నాండెస్ ని కలిశాక మొట్టమొదటిసారి నా చూపు తిరిగి వస్తుందన్న ఆశ కల్గింది. నా కుడి కన్ను కార్నియా మార్పిడి శస్త్రచికిత్స ఆగష్టు 2008లోను మరియు ఎడమ కన్ను జనవరి 2010లోను జరిగింది. నా చూపు తిరిగి రావడం జరిగింది. అందుకు డా మెర్ల్ ఫెర్నాండెస్ జట్టుకు రుణపడి ఉంటాను.



**బంగణ కుసుమ కుమారి**
పర్లకిమిడి గ్రామం, గజపతి జిల్లా, ఒడిషా రాష్ట్రం